హరహర మహాదేవ!



ములకలపల్లి: ఉమాపృథ్వీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణ

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు వేకువజామునే లేచి అభ్యంగన స్నానాలు ఆచరించారు. నూతన వస్త్రాలు ధరించి దగ్గరలోని ఆలయాలకు చేరుకున్నారు. శివాలయాలు భక్తుల తాకిడితో పోటెత్తాయి. శివనామస్మరణతో మారుమోగాయి. అర్చకుల మంత్రోచ్చరణ నడుమ స్వామి వారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు పలు జాగ్రత్తలు తీసుకున్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



అశ్వారావుపేటరూరల్: కోనేరుబజార్ ఆలయంలో శివలింగానికి అభిషేకాలు చేస్తున్న మాలధారులు



చర్ల: పురవీధులలో విహరిస్తున్న శివుడి వీరప్రభ



చంద్రుగొండ: బెండాలపాడు కనకగిరి గుట్టలపై వీరభద్రుడి ఆలయంలో పూజలు



దమ్మపేట: దుర్గా మల్లేశ్వర స్వామిని సతీసమేతంగా దర్శించుకున్న మంత్రి తుమ్మల



బూర్గంపాడు: మోతెగడ్డ ఆలయానికి వెళ్లేందుకు గోదావరి దాటుతున్న భక్తులు



మణుగూరురూరల్: నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



అశ్వారావుపేటరూరల్: కొర్రాజుల ఆలయం వద్ద కోలాటం ఆడుతున్న మహిళలు, చిన్నారులు



అశ్వాపురం: చింతిర్యాలలో జ్యోతిర్లింగ క్షేత్రంలో శివపార్వతుల కల్యాణం



అన్నపురెడ్డిపల్లి: కోనేరులో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు



దుమ్ముగూడెం: నర్సాపురంలోని ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయంలో భక్తుల రద్దీ



అశ్వారావుపేటరూరల్: మహాశివరాత్రి సందర్భంగా పూజలు చేస్తున్న భక్తులు



అన్నపురెడ్డిపల్లి: వాయులింగం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



భద్రాచలంటౌన్: రామాలయ అనుబంధ శివాలయంలో స్వామివారికి అభిషేకం..



అశ్వాపురం: మల్లెలమడుగు శివాలయంలో అన్నదానం



కరకగూడెం: రుద్రాభిషేకం చేస్తున్న ఎస్సై రాజేందర్



దమ్మపేట: విద్యుత్ దీపపు కాంతులతో దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న శివాలయం



ములకలపల్లి: ఉమాపృథ్వీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో బీజేపీ నాయకులు

క్లుప్తంగా

మల్లెలమడుగులో విషజ్వరాలు

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామ పంచాయతీలో ప్రజలు విషజ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో విపరీతంగా దోమలు వ్యాప్తి చెందుతుండటంతో ప్రజలు పెద్ద సంఖ్యలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విషజ్వరాల బారిన పడుతున్నారు. ముఖం వాపు, కాళ్ల వాపులతో బాధపడుతున్నారు. రోజు రోజుకూ జ్వర పీడితుల సంఖ్య పెరుగుతోంది. పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ ప్రత్యేక అధికారి స్పందించి గ్రామంలో దోమల మందు పిచికారీ చేయించి, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి గ్రామ పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

సామాజిక తనిఖీ గ్రామసభ

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీటీసీ కమటం నరేష్ అధ్యక్షతన 15వ విడత సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. సభలో ఉపాధి హామీ పథకంలో కూలీలకు కల్పించిన పని వివరాలు, 2022–23 ఆర్థిక సంవత్సరంలో పనులు, డబ్బుల చెల్లింపు వివరాలపై చర్చించారు. ఈ గ్రామసభలో ఎంపీపీ ముత్తినేని సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు షర్ఫియుద్దీన్, గొల్లగూడెం ఎంపీటీసీ ఏనిక రవి, సామాజిక తనిఖీ బృందం సభ్యులు రాజు, కృష్ణంరాజు, ఈసీ విజయకుమారి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం, నారాయణపురం, అశ్వారావుపేట విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ బి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. అశ్వారావుపేట సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల దాకా, వినాయకపురం, నారాయణపురం సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆయా సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారులంతా గమనించి, సహకరించాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే విస్తృత పర్యటన



కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

చంద్రుగొండ: మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండలంలో విస్తృతంగా పర్యటించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఇమ్మడి రామయ్యబంజర్‌లో రచ్చబండ దిమ్మెకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి చూపిస్తోందన్నారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ పార్వతి, జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, భోజ్యానాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సారేపల్లి శేఖర్, నల్లమోతు రమణ, సంకా శంకర్, దారం గోవిందరెడ్డి, కేశబోయిన నర్సింహారావు, అంతటి రామకృష్ణ, రుక్మిణి, యండి.అన్వర్ పాల్గొన్నారు.

సబ్సిడీపై ఫ్రూట్ కవర్లు

దమ్మపేట: మామిడి కాయల సస్య రక్షణ కొరకు వినియోగించే ఫ్రూట్ కవర్లను ఉద్యాన శాఖ ద్వారా 50 శాతం రాయితీతో రైతులకు అందిస్తామని హెచ్ఓ సందీప్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పిందె దశలో ఉన్న మామిడి కాయల సస్య రక్షణకు ఫ్రూట్ టెక్ సంస్థ ద్వారా తయారుచేయబడిన కవర్లు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. చీడపీడలు, పురుగుమందుల అవశేషాలు, రావి మంగు నివారణలకు ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. కాయల బరువు పెరగడంతో పాటుగా, అధిక నాణ్యతతో ఉంటాయని, తద్వారా మార్కెట్‌లో అధిక ధర లభిస్తుందని తెలిపారు.

మద్యపానాన్ని నిషేధించాలి

అశ్వాపురం: తెలంగాణలో మద్యపానం పూర్తిగా నిషేధించాలని మహిళా కార్మిక సంఘం రాష్ట్ర నాయకురాలు కొప్పుల గీత అన్నారు. మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో శుక్రవారం అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యం మహిళలపై జరుగుతున్న అణిచివేతల నుంచి విముక్తికై పోరాడుదామన్నారు. మహిళలు ఓటు బ్యాంక్‌గా మారొద్దు అని మన హక్కులకై పోరాడాలన్నారు. మహిళలపై హింస, దాడులకు కారణమైన మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి వాటిని పూర్తిగా అరికట్టాలన్నారు.

సీఎం సభను జయప్రదం చేయాలి

మణుగూరురూరల్: ఈ నెల 11వ తేదీన మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్‌లో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలోని గుట్టమల్లారం హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా సీఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం, మణుగూరుకు రానున్నారన్నారు. మణుగూరులో భారీ బహిరంగ సభలో పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సీఎం బహిరంగసభకు నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మణుగూరు వైస్‌ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

కరివేద వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చందా సంతోష్‌కుమార్, కాటిబోయిన నాగేశ్వరరావు, పీరినాకి నవీన్, పుచ్చకాయల శంకర్, దొబ్బల వెంకటప్పయ్య, ఎంపిటిసి గుడిపూడి కోటేశ్వరరావు, సర్వేశ్వరరావు, పుచ్చకాయల శంకర్, తరుణ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నియోజకవర్గంలోని మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మస్జిద్ ప్రారంభోత్సవానికి తరలిరావాలి

కరకగూడెం: మండలంలోని పద్మాపురం గ్రామంలో నేడు ఉదయం 10 గంటలకు నూతనంగా నిర్మించిన జామియా మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమం కలదని ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పద్మాపురం గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ ముఫ్తీలైన జుబేర్ సాహెబ్, మౌలానా అబ్దుల్ ఖాదీర్ సాహెబ్, మౌలానా అహ్మద్ సాహెబ్, షకీల్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై శాంతి సందేశం ఇవ్వనున్నారని వెల్లడించారు. మండలంలోని ముస్లింలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సమావేశంలో మస్జిద్ కమిటీ సభ్యులు ఎండి.హకీం, పఠాన్ యాకుబ్ ఖాన్, అజీజ్, గౌస్, మహిమూద్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పీవీకాలనిలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అధికారులకు, ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం ఆయన ఏరియా జీఎం కార్యాలయ సమావేశం మందిరంలో ఏరియా ఉన్నతాధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో సన్నాహక సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఏడాదిలాగానే ఈ సంవత్సరం కూడా శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించాలన్నారు. ఇందుకోసం ఏరియా అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు సమన్వయంతో పని చేస్తూ.. సింగరేణియులు, భక్తుల సహకారం తీసుకోవాలని తెలిపారు. స్వామి వారి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల చివరి రోజున భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సైతం ఏర్పాటు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. నాలుగురోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఏరియా ఎస్వోటు జీఎం వీసం కృష్ణయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు, పీకేఓసీ పీఓ లక్ష్మీపతిగౌడ్, ఏరియా అధికార ప్రతినిధి ఎస్.రమేష్, ఏజీఎం సివిల్ వెంకటేశ్వర్లు, మణుగూరు ఓసీ పీఓ బి.శ్రీనివాసచారి, కేపీయూజీ పీఓ వీరభద్రరావు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలకు స్పేసర్లు

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని రోడ్డు క్రాసింగ్‌ల విద్యుత్ తీగలకు స్పేసర్లను అమర్చినట్లు విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రానున్నది ఏండాకాలం కావడంతో ఎండ ధాటికి విద్యుత్‌వైర్లు తెగిపడి ప్రమాదాలు జరగకుండా ఇలా స్పేసర్లను అమర్చినట్లు వెల్లడించారు. ఇలాంటి సమస్యలు పట్టణంలో మరెక్కడైనా ఉంటే ప్రజలు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు. స్పేసర్లు అమర్చిన కార్యక్రమాన్ని భద్రాచలం విద్యుత్ శాఖ ఏడీఈ వేణు, ఏఈ రాజారావులు పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు.

చందా లింగయ్యకే టికెట్ ఇవ్వాలి

గుండాల: ఆదివాసీ ఓటు బ్యాంకు ఎక్కువగా ఉన్న మహబూబాద్ పార్లమెంట్‌లో చందాలింగయ్య దొరకు టికెట్ ఇవ్వాలని తుడుందెబ్బ పోలీట్ బ్యూరో సభ్యుడు కొడెం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో భద్రాచలం పార్లమెంట్ ఉన్నప్పుడు ఆదివాసీ అభ్యర్థులకు స్థానం ఉండేదని గుర్తు చేశారు. ఆ తర్వాత ఏర్పాటైన మహబూబాద్ పార్లమెంట్ టికెట్ తక్కువ జనాభా కలిగి ఉన్న లంబాడీలకు ఇస్తున్నారని, దీంతో ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చందా లింగయ్యకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతరులకు ఇస్తే తమ ఆదివాసీ గ్రామాల నుంచి వారికి సహకరించేది లేదని అన్నారు. ఈ నెల 11న చందా లింగయ్యకు పార్లమెంట్ స్థానం కల్పించాలని టీపీసీసీ కార్యాలయంలో వినతి ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తి రాజు, వజ్జ నర్సింహారావు, చందా నాగేశ్వరావు, గొంది రాగోపాల్, ఈసం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళాశక్తితోనే సమాజాభివృద్ధి

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా వృత్తుల్లో రాణిస్తున్న మహిళలను శాలువాలతో సన్మానించారు. జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాలకు హాజరైన అతిథులు మాట్లాడుతూ.. మహిళాశక్తితోనే సమాజాభివృద్ధి సాధ్యమౌతుందని అన్నారు. వివక్షను అధిగమిస్తూ అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చంద్రుగొండ: ఎంపీపీ పార్వతిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



దమ్మపేట: మహిళలను సన్మానిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు



భద్రాచలంటౌన్: రామాలయ ఈఓను సత్కరిస్తున్న అబ్దుల్ కలామ్ ఫౌండేషన్ సభ్యులు



అశ్వాపురం: వృద్ధాశ్రమంలో దుస్తులు అందజేస్తున్న జయశాలి ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు



అశ్వాపురం: మొండికుంటలో మహిళా దినోత్సవం..



మణుగూరురూరల్: కేక్ కట్ చేస్తున్న మాజీ సర్పంచ్ బచ్చల భారతి



దుమ్ముగూడెం: మహిళా అధికారులు, ప్రజాప్రతినిధులకు సన్మానం..



చర్ల: సమావేశంలో మాట్లాడుతున్న శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పద్మ

క్రీడా పోటీలు ప్రారంభం



ములకలపల్లి: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

ములకలపల్లి: మండలపరిధిలోని చౌటిగూడెం గ్రామంలో కొమరంభీం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడాపోటీలను మాజీ ఎమ్మెల్యే, ట్రైకార్ మాజీ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన మండలస్థాయి వాలీబాల్, ముగ్గుల పోటీలను రిబ్బన్ కట్‌చేసి శుక్రవారం లాంఛనంగా ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని అన్నారు. న్యాయవాది, ఆదివాసీ సేన నాయకులు, క్రీడల నిర్వాహకులు ఊకే రవి, మాజీ సర్పంచ్‌లు కీసరి శ్రీను, బైటి రాజేశ్, వాడె నాగరాజు, తానం కృష్ణ, గడ్డం బాబూరావు, కేసుపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.